నాల్గవ విడత జగనన్న విద్యా దీవెన విడుదల

జిల్లాలో 39,003 తల్లుల ఖాతాల్లో రూ.27.45 కోట్లు నిధులు జమ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జగనన్న విద్యా దీవెన క్రింద జిల్లాకు రూ.27.45 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయి. 2022-23 ఏడాది నాల్గవ విడత జగనన్న విద్యా దీవెన ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుండి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్రంలో 584 కోట్లు తల్లుల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమచేశారు. ఈ సందర్భంగా కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, పాతపట్నం శాసన సభ్యులు రెడ్డి శాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ఏ సమస్యనైనా అధికమించాలన్నా విద్య ఉండాలన్నారు. తోటి విద్యార్థులకు తెలియజేయా లని చెప్పారు. సివిల్ సర్వీసెస్‌కు చదువు కునేందుకు అవకాశం ఉందన్నారు. డిగ్రీ తర్వాత సివిల్ సర్వీసెస్‌కు ఉన్న పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రభుత్వం బిడ్డ పుట్టిన దగ్గర నుండి విదేశీయ విద్య వరకు వివిధ పథకాలు అందజేయడం ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. అలాగే విద్యకు పేదరికం అడ్డుకాకూడదు అన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో తల్లుల ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం జగనన్న విద్యా దీవెన నమూనా చెక్కును విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విశ్వమోహన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ, గిరిజన సంక్షేమ శాఖ ఎటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, ఎఎస్‌డబ్ల్యూఓ ఎం. సుజాత, పలు కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వార్షిక నేర సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల/ శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : 2023వ సంవత్సరంలో నమోదైన వార్షిక నేర గణాంకాల వివరాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక. గత రెండు సంవత్సరాలు కంటే ఏడాది (2023) నేరాలు సంఖ్య తగ్గుముఖం. 4618 కేసుల నమోదు అయ్యాయన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో నేరాలను కట్టడి చేయగలిగామని, ప్రజలకు వివిధ రకాల కౌన్సెలింగ్‌లు నిర్వ హించడం, వివిధ రకాల నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం మరియు ముందస్తు నిఘాతో పాటు సమాచార సేకరణల ద్వారా గత సంవత్సరంతో పోలిస్తే నేరాలు బాగా తగ్గాయని ఎస్పీ వెల్లడించారు. దిశ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించడం, సైబర్ నేరాల, వైట్ కాలర్ నేరాలపై గ్రామాల్లో మహిళా పోలీసుల ద్వారా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మహిళలపై జరిగే నేరాలు, ఎస్సీ, ఎస్టీ కేసులు తగ్గాయని ఎస్పీ వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి తరుచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెడుతూ, స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమాలు, ట్రాఫిక్ నియమాల గురించి వివిధ రకాల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు తగ్గించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరికీ ఎస్పీ రాధిక శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు.

వంట, వార్పులో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

- సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
- శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు
- 10వ రోజు ధర్నా కొనసాగింపు

విశాలాంధ్ర-అరసవల్లి: సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు శుక్రవారం జరిగిన పదో రోజు ధర్నాలో పాల్గొని అన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ అన్ని విభాగాల ఉద్యోగులు గత పది రోజులుగా, నిరవధిక ధర్నాలో పాల్గొని తమ నిరసనను తెలియజేయడం పలు పత్రికలలో ప్రతిరోజు చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉండి, ముఖ్యమంత్రి పదవి కోసం, ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేశారని, పాదయాత్రలో చేసిన వాగ్దానాలను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే అమలుపరిచి ఉద్యోగులను ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న పోరాటాలను ప్రతినిత్యం చూస్తున్నామని, వినూత్న కార్యక్రమాలతో నిరసన తెలపటం, ఇందులో భాగంగా ఈరోజు వంట, వార్పులతో నిరసన తెలుపుతూ ఉదయం నుండి సాయంత్రం వరకు ధర్నాని కొనసాగించటం కష్టతరమైనా, ఆచరణలో నిలిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చేరే విధంగా పోరాటాలు చేయాలన్నారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల ఐకాస అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ అందరికీ న్యాయం చేసే మీరు, మా డిమాండ్ల కోసం కూడా ఆలోచించి, సత్వర న్యాయం చేసే విధంగా తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని, అదే జరిగితే తప్పకుండా మా ఉద్యోగులంతా కృతజ్ఞతభావంతో మరొక్కసారి ముఖ్యమంత్రి చేస్తామని, ఎంపీకి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగరాధ్యక్షుడు మాదారపు వెంకటేష్, కే సుశీల, పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ పీరికట్ల విశ్వప్రసాద్ తదితర టిడిపి సభ్యులు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్, పి.వాగ్దేవి యుటిఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. రవీంద్ర, శ్రీకాకుళం సమగ్రశిక్ష అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి.తవిటినాయుడు, కోశాధికారి డి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గిరిధర్, జి.శ్రీనివాసరావు, నర్సింగరావు, యుగంధర్, రామకృష్ణ, వైకుంతరావు, కార్యవర్గ సభ్యులు అరుంధతి, చంద్రకళ, విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోలేని చొర్లంగి ఆరోగ్య కేంద్ర వైద్యులు...

విశాలాంధ్ర-హిరమండలం : మండలంలోని చొర్లంగి గ్రామ శివారులో ఉన్న చొర్లంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉన్నప్పటికీ ఆరోగ్య కేంద్రంలో మాత్రం ఒక్క వైద్యధికారి రోగులకు అందుబాటులో ఉండడం లేదు. మండల విలేకరులు వారం రోజులుగా పీహెచ్‌సీని సందర్శించినా వైద్యులు జాడ లేదు. ఒకరు 104 సేవలకు వెళ్ళినా ఇంకో వైద్యధికారి అయినా పేషంట్ లకు తనిఖీ లు నిర్వహించాల్సి ఉంది. కానీ ఇక్కడ ఆరోగ్య కేంద్రం పగలే ఇలా ఉంటే రాత్రి వేళల్లో రోగులు రావాల్సిన అవసరం లేదు. ఈ పిహెచ్‌సి ఇక్కడ ఉందని దారిన పోయే వారికీ ఎవరికి తెలియదు. ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీ లకు వైద్య పరిక్ష లకు వాక్సిన్ లు వేసినప్పుడు తప్ప, కోట్లు రూపాయలు సీతంపేట గిరిజన సమీకృత నుంచి ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. కొత్త బిల్డింగ్‌లు వైద్య పరికరాలు జీతాలు ఇలా నెల నెలా ప్రభుత్వం ఖజానా ఖాళీ. ఇలాంటి మారుమూల పిహెచ్ సి లను ఏర్పాటు చేసింది నిత్యం ఆరోగ్య కేంద్రంలో రోగుల కు వైద్యులు అందుబాటులో ఉండేందుకే అయినప్పటికీ ఇక్కడ ఉన్న ఇద్దరు వైద్యులు ఎవరు పేషంట్‌లకు అందుబాటులో లేక పోవడంతో ఫార్మసిస్ట్ వ్యాధి నిర్ధారణ చేసి మందులు ఇచ్చి పంపుతున్నారు. ఏది ఏమైనా ఇలా మారు మూలఉన్న ఆరోగ్యకేంద్రాలకు మాత్రం వైద్యులు డ్యూటీలకు దుమ్మా కొడుతుంటారని కొంతమంది పేసెంట్ లు విమర్శలు చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా వైద్యధికారి దృష్టి సారించి చొర్లంగి పిహెచ్ సి వైద్యులు పై సిబ్బంది పై పగలు అయినా పని చేసే విధంగా చర్యలు తీసుకుంటారని స్థానికులు ప్రార్థిస్తున్నారు. ప్రతీ రోజు ఉదయం 11 గంటలకు సందర్శించనున్న ఇక్కడ కు రోగులు కనిపించరు, వైద్యులు సీట్లు పై వైద్యులు కనిపించరు. ఇది చొర్లంగి పిహెచ్ సి దుస్థితి. ఇలానే కొనసాగాలా పాలకులు, అధికారులు ఏమి చేయలేని పరిస్థితి దాపురించింది.

శ్రీముఖలింగేశ్వరుని హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-జలుమూరు: శ్రీ ముఖలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉన్న హుండీలను శుక్రవారం ఈవో ఎం.సుకన్య, అర్చకులు, గ్రామస్తులు, సత్యసాయి సేవా సమితి, కొమనపల్లి వారి సమక్షంలో తెరిచి లెక్కించి ంచారు. ఈ హుండీలో 56 రోజులకు గాను రూ.4,40,306/-లు ఆదాయం వచ్చిందని, ఈవో వివరించారు.

డిజిటల్ పరిజ్ఞానంతో విద్యాబోధన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రాథమిక స్థాయిలో విద్య నాణ్యతతో ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి భావించి పాఠశాలల్లో సాంకేతిక సహకారిన్ని అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. శుక్రవారం ఏ.పి. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వైకుంతరావు ఆధ్వర్యంలో నిర్వహిపంచిన కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్‌తో కలిసి బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేసారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, విద్యార్థులు సదావకాశాన్ని వినియోగించుకుంటూ విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు: మండలం పెద్ద లంబ సచివాలయం పరిధి పెద్ద లంబ, మూగుపురం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అందించారు. ఈకార్యక్రమంలో సారవకోట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఐ.ఏ.ఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఐ.ఏ.ఎల్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్)వార్షిక క్యాలెండర్ డైరీల ఆవిష్కరణ జరిగింది. ఐ.ఏ.ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజ్ పాత్రో అధ్వర్యంలో స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. దేవరాజ్ సమక్షయంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ డైరీ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు అందించే న్యాయ సేవలలో న్యాయవాదులది కీలక పాత్ర అని, న్యాయవాదులు సమైఖ్యంగా న్యాయ వ్యవస్థ ఔనత్యన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎన్.రమణయ్య, ఎం.రాంబాబు, దక్కత కృష్ణమూర్తి, కె.ప్రసాద్, ఎస్వీఎస్ రంగారావు, ఏ.సత్యనారాయణ, ఎం.సోమశేఖర్, ఎస్.ఎల్.నారాయణ, బి.జగ్గారావు, భగవాన్ దాస్, పి. వరలక్ష్మి, ఏ.నారాయణ రావు, కాళీ వరప్రసాద్, ఎం. కె సామంత్, బి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బందిలో మార్పు రాదా..?

ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : పలాస ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రెండు రోజుల కిందట తనిఖీలు చేసి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి అప్పలరాజు మళ్లీ ఆసుపత్రికి చేరుకుని వైద్యుల కోసం ఆరా తీశారు. ఆసుపత్రిలో వైద్యుడు రఘురాం, అరుణ, గీతరాణిలు ఉండటంతో మిగిలిన వారెక్కడ అని ప్రశ్నించారు. దీంతో సూపరింటెండెంట్ బాధ్యతలు చూస్తున్న డా.సుశీల జిల్లా కేంద్రంలో జరిగే సమావేశానికి వెళ్లారని మిగిలిన వారంతా సెలవులో ఉన్నారని, డా కిరణ్ డేఆఫ్ లో ఉన్నారని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళారు. దీంతో మంత్రి డా. సీదిరి మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డిసిహెచ్‌ఓ పరిదిలో ఉంటారు కదా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశానికి ఏలా వెళ్తారని ప్రశ్నించారు. వైద్యులకు ఎంతెంత జీతాలు వస్తున్నాయి, క్యాజువాలిటీలో ఉండే రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు ఏలా అందుతున్నాయని రోగులకు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు లేకపోవడంతో వైద్యులకు ఎంత చెప్పినా మార్పు రావటం లేదని వైద్యుల గదుల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈయనతో పాటు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ పి వి సతీష్, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'టీసీఎస్'కు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట సంస్కారభారతి డిగ్రీ కళాశాల విద్యార్థినిలు టిసిఎస్ కంపెనీ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న వర్షిణి, సత్య, శ్రావణి ఎంపిక కావడంపట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ దేవరాజు, కరస్పాండెంట్ డాక్టర్ నిమ్మన దాసు తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో మరమ్మతులు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు అక్షర కాలేజ్ రోడ్డు వద్ద ఉన్న పవర్ బోర్, షార్ట్ సర్క్యూట్ వలన ప్యానెల్ బోర్డు పూర్తిగా కాలిపోయింది. నీరు లేక అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నరనే విషయాన్ని స్థానిక వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శంకరరావు కౌన్సిలర్ శిష్టు బృందావతి గోపీ దృష్టికి తీసుకురావడం తో తన సొంత నిధులు రూ: 4500 రూపాయలతో ప్యానల్ బోర్డు మరియు పవర్ బోర్డు కొనుగోలు చేసి మునిసిపల్ సిబ్బందితో రిపేర్ చేయించి ప్రజలకు మంచినీరు అందించారు .ఈకార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్

యుటిఎఫ్ ప్రచురణ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మందస : హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండరు, పాకెట్ క్యాలెండర్లు, డైరీలు, ఇతర ప్రచురణలను యుటిఎఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎంఇవో ఎం.లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాలెండర్లు, డైరీలు, ఎస్.ఎస్.సి మోడల్ పరీక్షల పేపర్లు ఉపాధ్యాయ విద్యార్థుల లోకానికి విలువైన సమాచారం అందించే విధంగా ఉంటున్నాయని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గున్న రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జగదీష్, దాసరి ఈశ్వరరావు, ఉపాధ్యాయులు రాజాన పరమేశ్వరరావు, సోమనాథ్, కె.సోమేశ్వరరావు, కె.మాధవరావు, లండ రాజారావు, జన్ని సోమేశ్వరరావు, కాసం శ్రీనివాసరావు, పులారి నర్సింహమూర్తి, పల్లి జోగారావు, గంట గోపాల్‌లు పాల్గొన్నారు.

క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుంది : ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటి : క్రీడలతో స్నేహభావం పొందుతుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా లండారిపుట్టుగ సచివాలయం పరిధిలో క్రికెట్ పోటీలను ఎం ఎల్ సి నర్తు రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ క్రీడల నిర్వహణతో ముందుగానే సంక్రాంతి హడావుడి నెలకొన్నట్లు ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మన్మధరావు, గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి రహదారులు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : ప్రతి మారుమూల గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పిస్తామని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గరుడభద్ర పంచాయితీ తర్లాగదూరు గ్రామం కోనేరు జోగులుతోట నుంచి లడబంద చెరువు వరకు 2 లక్షల రూపాయల నిధులతో లకంకరు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామానికి కంకరరోడ్లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు, ఎపివో కేశవరావు, ఉపసర్పంచ్ పార్వతమ్మ, సచివాలయం కన్వీనరు ఎ.దానేష్, కె.ఈశ్వరరావు, ఎం.చందు, ఎం.రఘు, సరస్వతి, ఉపాధి మేట్లు జి.హైమావతిలు పాల్గొన్నారు.

శ్రీ ముఖలింగం దేవాలయాన్ని హైకోర్టు జడ్జి సందర్శన

విశాలాంధ్ర-జలుమూరు: మండలం శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వర ఆలయాన్ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయం అర్చకులు పూజలు నిర్వహించి, ఆలయం విశిష్టత ని వివరించి వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ క్రమక్రమం లో శ్రీకాకుళం జిల్లా న్యాయమూర్తి మరియు జలుమురు తసీల్దార్ బి.సత్యం, ఎస్ఐ పి. పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎ.పి.సి.పి.ఎస్.ఇ.ఏ అధ్యక్షులుగా ఫల్గుణరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఆంధ్రప్రదేశ్ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోషియేషన్, సంతబొమ్మాళి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు తెలిపారు. ఎన్నికల అధికారులుగా సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు, జిల్లా ఆర్థిక కార్యదర్శి బాడాన రాజుల ఆధ్వర్యంలో కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఆయన తెలియజేసారు. గౌరవ అధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సంతబొమ్మాళి, గౌరవ సలహాదారుగా గిన్ని అప్పలరాజు, అధ్యక్షులుగా, పి.ఫల్గుణరావు, సహాధ్యక్షులుగా, పి.శివాజీ, సర్వేయర్, ప్రధాన కార్యదర్శిగా, విజయ్ కుమార్, (పంచాయతీ కార్యదర్శి) ఆర్థిక కార్యదర్శిగా, కె.చంద్రుడు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. అలాగే మహిళా అధ్యక్షురాలిగా, సిహెచ్. హైమావతి, అదనపు ప్రధాన కార్యదర్శిగా, ఎస్.కామేశ్వరరావు (వి.ఆర్.ఓ), జిల్లా కార్యదర్శిలుగా, ఎస్.హరిప్రసాద్, బాలక చంద్రశేఖర్, ఎ.హరిబాబు(వి.ఆర్.ఓ) సాధు నరసింహమూర్తి, జిల్లా కౌన్సిలర్‌గా, కె.తవిటి రెడ్డి ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

ప్రజల పక్షపాతి విశాలాంధ్ర

విశాలాంధ్ర-పలాస : బడుగ బలహీన వర్గాల సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజల పక్షపాతిగా విశాలాంధ్ర దినపత్రిక పని చేస్తుందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్థక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం మంత్రి కార్యాలయం ప్రగతి భవన్‌లో విశాలాంధ్ర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కరించే దిశగా పని చేస్తుందని, గత 73 సంవత్సరాలుగా నిరాటంకంగా వెలువడుతున్న పత్రికని కొనియాడారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ వైస్‌చైర్మన్ బోర బుజ్జి, వైసీపీ నాయకులు మామిడి నర్సింహమూర్తి, కొల్లి నారాయణరావు, కుమార్ నాయిక్, అంది రామక్రిష్ణ, సి.హెచ్.జగదీష్, పలాస పి.సి సెంటర్ ఇన్‌చార్జీ మహారణలు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించేందుకే సచివాలయాలు

జెడ్పి చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామస్థాయిలో సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని జెడ్పి చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కుసుంపురం పంచాయితీలో 40 లక్షల రూపాయలతో ఎన్‌ఆర్ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనంను శాసనమండలి సభ్యులు నర్తు రామారావుతో కలసి జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, ఏఎంసి చైర్మన్ యన్. బాబురావు, పిఏసిఎస్ చైర్మన్ దే వరాజ్ సహు, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నిలయ్య, సర్పంచ్ ఊర్మిళ శివ బిసాయి, ఎంపిటిసి కర్రీ పద్మవతి సత్యనారాయణ, బద్రి ప్రకాష్, పీఎం తిలక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్యలో ఇంటర్ కాలేజ్ యూత్ ఫెస్టివల్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఫైన్ ఆర్ట్స్ విభాగంలో అంబేద్కర్ యూనివర్సిటీ జిల్లా స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యూత్ ఫెస్టివల్‌ను కళాశాల ప్రిన్సిపాల్ కె.శివశంకర్ ప్రాంభించారు. ఈ ఫెస్టివల్‌కు జిల్లా స్థాయిలో వివిధ డిగ్రీ కళాశాలల నుండి విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొన్నారు. శివశంకర్ మాట్లాడుతూ యూనివర్సిటీ వారు ఇలాంటి యూత్ ఫెస్టివల్‌ను జిల్లా స్థాయిలో నిర్వహించి తమ కళాశాలను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డా. పి.ముకుందరావు తెలుగు లెక్చరర్ ఆర్‌జియూకెటి, వై సత్య క్రాఫ్ట్ టీచర్ వరం స్కూల్ లను యూనివర్సిటీ వారు నియమించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాది నివారణే ధ్యేయంగా పనిచేయాలి : జేసీ నవీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : కుష్టు వ్యాధి నివారణే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ ఆదేశించారు. ఏఒక్కరూ తప్పిపో కుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో డిశంబరు 27 నుండి జనవరి 12 వరకు వ్యాధి గుర్తించే కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాల పాటు ఇంటింటా సర్వే నిర్వహించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు జిల్లాలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశాలపై 2224 టీం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ టీంలో ఒక ఆశా, ఒక మేల్ వాలంటీర్ ఒక టీంగా సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో రోజుకి 20 చొప్పున, పట్టణ పరిధిలో 50 చొప్పున ఇంటింట సర్వే చేసి స్పర్శ లేని తెల్లని మచ్చలను గుర్తించి సంబంధిత వైద్యాధికారికి చూపించి వ్యాధి నిర్ధారణ అయితే బహుళ ఔషధ చికిత్స (ఎండిటి) ద్వారా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కుష్టు వ్యాది పై జిల్లాలో అందరూ అవగాహన కలిగి సర్వేకి అందరూ సహకరించాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో 219 కేసులు ఉన్నాయన్నారు. అనంతరం కుష్టు వ్యాది కార్యక్రమంపై రెండు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి జిల్లా కుష్టు నివారణాధికారి అనూరాధ, డెమో పైడి వెంకటరమణ, వైద్యాధికారులు డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రవీణ్, ఎన్జీఓ నుండి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఇవీఎంల గోదామును కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఎలక్టోరల్ సిబ్బందిని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు నిల్వ ఉండే గోదామును శుక్రవారం పరిశీలించారు. త్రైమాసిక పరిశీలనలో భాగంగా ఆయన గోదామును ఓపెన్ చేయించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన పరిశీలించారు. ఏలాంటి సమస్యలు లేకుండా సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. గార్డు రూంను పరిశీలించి సిసి కెమేరాలు పనిచేస్తున్నది లేనిది గార్డులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, టిడిపి నుండి పిఎంజె బాబు, వైయస్ఆర్ సిపి నుండి రౌతు శంకరరావు, బియస్పీ నుండి లాస సోమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నుండి దేశర్ల గోవింద మల్లిబాబు, సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాషరావు, డిటి చక్రి, తదితరులు పాల్గొన్నారు.

నిలదీతలతో సాగిన సర్వసభ్య సమావేశం

పిఆర్ డిఈ పైన సభ్యులు మండిపాటు

విశాలాంధ్ర-పోలాకి : తాము చేసే పనులకు బిల్లులు చెల్లించడం లేదని కావాలనే కాలయాపన చేస్తున్నారని పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వరరావు పైన సభ్యులు మండిపడ్డారు. శుక్రవారం పోలాకి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పంచాయతీరాజ్ శాఖపై అధికార పార్టీ సభ్యులు తీవ్రంగా విరుచుకు పడ్డారు. స్పందించిన డిఈ మాట్లాడుతూ బదిలీ అయిన అధికారితో పని చేయించుకోలేకపోయారని ఇలా అయితే సమాధానం చెప్పలేనని చెప్పడంతో సభ్యులు తీవ్రంగా స్పందించి పోడియం వద్దకు చేరుకున్నారు. చేసే పనులకు సరైన సమయంలో బిల్లులు చెల్లించడం లేదని వచ్చిన బిల్లులు తక్కువ మొత్తం చెల్లిస్తున్నారని ఆరోపించారు. ఎంపీపీగా నన్నే గుర్తించడం లేదని స్వయంగా నిర్వహించిన పనులకు బిల్లు పెట్టడం లేదని డిఈ పైన మండల పరిషత్ అధ్యక్షులు ప్రతినిధి ముద్దాడ బైరేగినాయుడు అసహనం చెందారు. చేపట్టిన పనులకు సక్రంగా బిల్లులు తయారు చేయటంలో కాలయాపన జరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదని సర్పంచులు కనితి సత్తిబాబు బి. శ్రీనివాస్ సిహెచ్ రాఘవరావు వెంకటరమణలు ఏఈ కీర్తన డిఈ వెంకట్రావులపై ఆరోపించారు. మీ నిర్లక్ష్య వైఖరికి పరిషత్ సభ్యులు సర్పంచ్లతో తీర్మానం చేసి కలెక్టర్‌కు నివేదిస్తామని సభలో సర్పంచ్ సత్తిబాబు అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రాదేశిక సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏఈ కీర్తన విధులు నిర్వహించడంలో చాలా వెనుకంజులో ఉన్నట్లు చెప్పారు. చేపట్టిన పనులను తనిఖీ నిమిత్తం ఏఈతో కలిసి పర్యవేక్షించానని ఇంతవరకు దాని స్థితి జవాబు లేదని విధినిర్వహణ లోపం కాదని ఏఈని ప్రశ్నించారు. అంతేకాక లోపాలను ఎత్తిచూపుతో మీపైన కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ప్రభుత్వ పనులు నిర్వహణ కోసం సక్రమంగా విధులు నిర్వహించుటకు మండల పరిషత్ కార్యాలయంలో ఏఈకి సీటు కేటాయించా లని ఎంపీడీవో ఉషశ్రీని ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలుతో ప్రజలు హర్షిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో వస్తున్న జనవరికి నూతన వరవడి చేపడుతున్నట్లు చెప్పారు. చరిత్రలో లంచం లేని ప్రభుత్వం అది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని కొనియాడారు. జరిగిన సమావేశంలో ఆరోగ్యశాఖపై నల్లి రవికుమార్ గృహ నిర్మాణ శాఖపై వర్క్ ఇన్స్పెక్టర్ అప్పారావు అటవీశాఖపై సరిపల్లి వెంకట రమణమూర్తిలు మాట్లాడారు. మండల పరిషత్ అధ్యక్షులు ముద్దాడ దమయంతి బైరేగి నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీరాములు నరసన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుంపల భాస్కరరావు పరిషత్తు ఉపాధ్యక్షులు కే తాతారావు మండల అధ్యక్షులు కనితి కృష్ణారావు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పలు శాఖ అధికారులు పలువురు పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌టీఈ, బీఎస్ఎన్ఎల్ యూనియన్ రాష్ట్ర మహాసభలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఎన్ఎఫ్‌టీఈ, బీఎస్ఎన్ఎల్ యూనియన్ రాష్ట్ర మహాసభలు పాడి నారన్నాయుడు, బి.సూర్య నారాయణ్, జి.అప్పారావు, జి. భాస్కరరావుల ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోగల కామ్రేడ్ స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేషాద్రి, ఉప ప్రధాన కార్యదర్శి (బెంగుళూరు)గా కె. అంజయ్య, ఏపీ సర్కిల్ కార్యదర్శిగా హాజరయ్యారు. బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ అతిత్వరలో పరిష్కరించబడుతుందని, 4జి సేవలు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రభుత్వానికి అవసరమైనందున బీఎస్ఎన్ఎల్ సంస్థకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వెంకన్నబాబు, హెచ్.లక్ష్మి, ఎస్..జనార్ధనరావు, అలాగే రాష్ట్ర నలుమూలల నుంచి వందలాదిమందికి పైగా కార్యవర్గ సభ్యులు మహా సభలకు హాజరయ్యారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్‌ను రద్దుచేసి కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్, సెమీ స్కిల్ వేతనాలు అమలుచేయాలని, జీవో నెం.7 ప్రకారం క్లాప్ డ్రైవర్లకు 18,500 రూపాయల జీతం ఇవ్వాలని, రిటైర్డ్ అయినా, చనిపోయినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, గ్రాడ్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మె జరుగుతుందని యూనియన్ నాయకులు కోరారు. సమ్మె సందర్భంగా కాశీబుగ్గ పాత బస్టాండ్ నుంచి ఆర్టీసి కాంప్లెక్సు వరకు ర్యాలీ నిర్వహించి మూడురోడ్లు జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎస్.గణపతి, సిపిఐ నాయకులు సి.హెచ్.వేణుగోపాల్, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.మురగన్, ఎం.రవిలు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తుందన్నారు. పెరుగుతున్న మున్సిపాలిటీ వార్డులకు తగిన కార్మికులను నియమించకుండా పనిభారం పెంచేసి, కనీస వేతనాలు అమలు చేయక ప్రభుత్వం దోపిడీ చేస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దివాకర్, ఎఐసిసిటీయు నాయకులు డి.శ్రీనివాసరావు, పురుషోత్తం, ఎస్.శంకర్, తిరుపతి, ప్రకాశ్ ముఖి, సీతమ్మ, గులాబి, సావిత్రి, లక్ష్మీలు పాల్గొన్నారు.

విశ్వ హిందూ పరిషత్- బజరంగ్ దళ్, అయోధ్య అక్షింతల అభియాన్

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : అయోధ్య రామ మందిరం నుండి బాలరామునికి ముందుగా పూజించిన అక్షింతలు, దేశవ్యాప్తంగా ప్రతి గృహానికి పంపిణీ కార్యక్రమంలో భాగంగా, లక్ష్మీ నర్సుపేట మండల కేంద్రంలో, ప్రతి గ్రామానికి అయోధ్య అక్షింతలు పంపిణీ చేపట్టారు. ఈ అక్షింతలు ప్రతి ఇంటింటికి జనవరి ఒకటి నుండి 15వ తేదీ వరకు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా, సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే కృష్ణ ప్రసాద్, విశ్వ హిందూ పరిషత్, జిల్లా అధ్యక్షులు లోకనాథ్ ఆనంద, జిల్లా కోశాధికారి ధర్మవరపు ఆచారి, బజరంగ్ దళ్ జిల్లా సురక్షా ప్రముఖ్ కొయ్యాన కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ ముగడ దివాకర్ నాయుడు, డాక్టర్ గ్రహీత ఎంకే మిశ్రో మాస్టర్, జనార్ధన రావు, వూణ్ణ పకీరు, పొన్నాన రామకృష్ణ మాస్టారు, కోనారి మనోజ్, మబగాపు రాజేష్, వాన సోమేశ్వరరావు బిజెపి జిల్లా సీనియర్ నాయకులు, దాసరి జగదీష్, కవడాన ప్రసాద్, ముగడ నాగార్జున, ఒనుము తిరుమల, గ్రామ పురోహితులు, ఎన్. వెంకటేష్ (రాజు), వేణుగోపాల్ మాస్టారు, జగన్నాథ పత్రి, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు, మండల స్థాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉత్సాహం : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల/శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : క్రీడలతోనే మానసిక ఉత్సాహం కలుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్.రాధిక పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఎచ్చెర్ల ఆర్మ్ పోలీస్ మైదానంలో జరిగిన పోలీసు అధికారులు, సిబ్బందితో వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ను జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ క్రీడలలో ఆర్మ్ పోలీస్, హెూం గార్డ్స్, శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భాగంగా అథ్లెటిక్స్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కబాడి వంటి ఆటలు రెండు రోజులు జరుగుతాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పోర్ట్స్ నిర్వహిస్తున్నామని పిలవగానే వచ్చి స్పోర్ట్స్ మీట్స్ భాగస్వామ్యులు అవుతున్న ప్రతి ఒక్కరికి అభినందనలు అని ఎస్పీ పేర్కొన్నారు. క్రీడలు అనేవి వయసు, హెూదాతో సంబంధం లేకుండా అందరిని ఒకే వేదికపై నిలబెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు విఎస్ మణికంఠ, టిపి విఠలేశ్వర్, డీఎస్పీలు వై శ్రుతి, సీహెచ్ ప్రసాద్ రావు, ట్రైని డీఎస్పీ సీహెచ్ రాజా, అర్ఐ సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు గెలుపుకోసం పాదయాత్ర

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకాంక్షించారు. చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావాలని కోరుకుంటూ నెల్లూరుకు చెందిన చింతల అశోక్‌కుమార్ చేపట్టిన పాదయాత్రను శుక్రవారం ఆంధ్రా సరిహద్దు ప్రాంతం పురుషోత్తపురం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, పట్టణ కార్యదర్శి నందిక జానకిరావు, బి.సి (రెడ్డిక)సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, పత్రి తవిటయ్య తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఇచ్ఛాపురం నుండి తిరుపతి వరకూ సాగే పాదయాత్ర విజయవంతం కావాలని, వైసిపి అరాచక ప్రభుత్వం పోవాలని ఈ సందర్భంగా అన్నారు. పాదయాత్ర చేపట్టిన అశోక్‌కుమార్ మాట్లాడుతు అధికారంలోకి వచ్చిక 27 సంక్షేమ పథకాలు రద్దు చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి దళితద్రోహి అని అన్నారు. దళిత మహిళలపై అత్యాచారాల్లో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపారని, ఇటువంటి అవాంఛనీయ దుర్ఘటనలు దురదృష్టకర పరిస్థితులు రూపుమాపడానికి ప్రజలు మేల్కొవాలని, తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి పాపారావు, మాజీ ఎమ్పీపి దక్కత డిల్లీరావు, మాజీ ఏ.ఎం.సి అధ్యక్షుడు సాడి సహదేవ్, కొరాయి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలతో ఆడుకున్నది చాలు : తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే రాష్ట్ర ప్రజలతో ఆడుకుంటున్నారని ఇంకా ఇప్పుడు ఆడుదాం ఆంధ్ర అంటూ కార్యక్రమాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. శుక్రవారం నగరంలో ఉన్న కోడి రామ్మూర్తి స్టేడియంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై పూర్తిగా తాత్సర్యం చేసిందని రాష్ట్రంలో క్రీడల కోసం అసలు మంత్రి ఉన్నాడో లేడో కూడా తెలియని పరిస్థితి ఉందని ఇప్పుడు ఎన్నికలు స్టంట్‌గా ఇటువంటి పనులు చేయడం ప్రజలకు గమనిస్తున్నారన్నారు. ఎంతో పేరువున్న కోడి రామ్మూర్తి స్టేడియంను వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని ప్రజలు జగన్మోహన్ రెడ్డి పటానికి పాలాభిషేకం కూడా చేశారని, కేవలం పేపర్ ప్రకటనలకే తప్ప వాస్తవాలు లేవని అన్నారు. క్రీడాకారులు తిరగాల్సిన స్థలంలో కుక్కలు పందులు విహారం చేస్తున్నాయని, నీరు నిల్వ వుండి మురికి కూపంలా కనిపిస్తుందని, ఇటువంటి పనులు చేయకుండా ఆడుదాం ఆంధ్ర అంటూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏండ్లు గడిచినప్పటికీ ఒక్క ఇటుక కూడా ఇక్కడ వేసే పరిస్థితి లేదని, జిల్లా నాయకులు కూడా ఈ స్టేడియం వైపు కన్నెత్తి చూడలేదని అన్నారు. ఈయనతోపాటు మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, టీఎన్ఎస్ఎఫ్ నియోకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, జిల్లా తెలుగదేశం పార్టీ కోశాధికారి మరియు కస్టర్ ఇంచార్జీ ఇప్పిలీ తిరుమల, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బోల్ల నాగేంద్ర యాదవ్, రాష్ట్ర శ్రీసయన సంఘం సాధికారిక కమిటీ డైరెక్టర్ చింత నిప్పుల రాజేంద్ర, ప్రధాన మంత్రి 15 సూత్రాల మాజీ అధ్యక్షులు భాష షరీఫ్, అరసవిల్లి టీడీపి నాయకులు కొయ్యన రాంమోహన్ రావు, గార మండల పార్టీ అధ్యక్షులు గొండు వెంకట రమణమూర్తి,సానివాడ సర్పంచ్ రుప్పా రమణ మూర్తి, తూలుగు మాజీ సర్పంచ్ కొయ్యన జగదీష్, వాడాడ మాజీ సర్పంచ్ శిమ్మ శ్రీను, మాజీ ఖైరి సర్పంచ్ ఎందు చిన్నారావు, మాజీ ఎంపిటిసి ఎందు అమ్మన్నరావు, వార్డ్ ఇంచార్జీ రెడ్డి సూర్య నారాయణ, దేవల్ల విస్సూ, తెలుగు యువత కార్యదర్శి కోర్ను సురేష్ , రావుల గాంధీ, చీపురు రమణ, బలగ రమణ, ఎండీ రఫీ, రాయి కిరణ్, గురుగుబిల్లి కమలనాథం, పొన్నాడ కిషోర్, పొన్నాడ ప్రసాద్, మైలపిల్లి మూర్తి, యువత కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నంది అవార్డు గ్రహీతకు ఆత్మీయ అభినందన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : కళారంగంలో కృషికి ఇటీవల నంది అవార్డు దక్కించుకున్న తిప్పన ధనుంజయ రెడ్డిని సన్యాసిపుట్టుగ గ్రామంలో శుక్రవారం ఘనంగా అభినందించారు. గ్రామస్తులు నీలాపు గోపి టోంకయ్యల ఆధ్వర్యంలో సర్పంచు గుజ్జు డిల్లిరావు, ఎక్స్ సర్పంచ్ నీలాపు చంద్రయ్యల సమక్షంలో ధనుంజయతో పాటు మృదంగ విద్వాంసుడు చలపరాయి వినోద్ కుమార్‌ను దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద వీరస్వామి, బాగా జయపతి, బోర చిన్నారావు, కర్ణం వెంకటేష్, మసుపత్రి ధనుంజయ సింహాచలం,గ్రామ పెద్దలు యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఒరియా మైనార్టీలను అణగద్రొక్కేస్తున్నారు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఉత్తరాంధ్ర ప్రాంతంలో మూడు జిల్లాలో చెప్పుకోదగిన స్థాయిలో ప్రభావాన్ని చూపగల్గే ఒడియా మైనార్టీలకు రాజకీయ వర్గాల్లో తగిన ప్రాధాన్యత లభించకుండా అణగద్రొక్కేస్తున్నారని జిల్లా ఒడియా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సత్యన్నారాయణ పాఢి ఆవేదన వ్యక్తం చేసారు. శుక్రవారం స్థానిక ఒఢియా గ్రంథాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు జిల్లాలో దాదపు 70వేట ఒరియా మైనార్టీ ఓట్లు ఉన్నాయని, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో 5 నుంచి 15%ఒరియా మైనార్టీల ఓట్లు ఉన్నాయని, శ్రీకాకుళం జిల్లాలో ఒరియా మైనార్టీలకు ఒక్క అసెంబ్లీ సీటు కేటాయిస్తే మూడు జిల్లాలో ప్రభావితం అవుతుందని, రాజ్యాంగ సభలో తమ గొంతు విన్పంచే అవకాశం దుక్కుతుందని అన్నారు. 1952 నుంచి 2019వరకూ జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గంలో 7సార్లు మైనార్టీ కులాలకు చెందిన వారు, 4సార్లు రెడ్డిక కులస్తులు, 3సార్లు కాళింగ కులస్థులు ప్రాతినిధ్యం వహించారని, ఒఢియా మైనార్టీ కులాలకు చెందిన వారిని రాజకీయ పార్టీలు గుర్తించి సీటు కేటాయించాలని డిమాండ్ చేసారు.

భారీ మెజారిటీతో రెడ్డి శాంతి గెలుపునకు కృషి చేస్తా : యూత్ ప్రెసిడెంట్ బాలకృష్ణ

విశాలాంధ్ర-హిరమండలం : పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని మరలా పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందేందుకు అహర్నిశలూ కృషి చేస్తానని మండలం వైస్సార్సీపీ యూత్ ప్రెసిడెంట్ చక్క బాలకృష్ణ అన్నారు. గురువారం రాత్రి హిరమండలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగము అధ్యక్షుడుగా మండలంలోని ఆవలింగి గ్రామానికి చెందిన చెక్క బాలకృష్ణను నియమించిన సందర్భంగా రెడ్డి శాంతిని పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెసిఎస్ మండల కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్‌ల సారథ్యంలో పార్టీని అభివృద్ధిపదంలో నడిపించేందుకు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఈసందర్భంగా శాంతిని శాలువా పుష్ప గుచ్చాలతో సన్మానించారు. మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ, అంబావల్లి ఎంపీటీసీ ప్రతినిధి లుకలాపు విగ్నేశ్వర వరప్రసాద్, కన్వీనర్ పుల్ల వెంకటరమణ రుగడ సర్పంచ్ ప్రతినిధి చెంచుల రామకృష్ణ, హిరమండలం మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ వెలమల బాలరాజు, హిరమండలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు కేలం నర సింహ మూర్తి, తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

ఉపాధి పథకంలో మేట్స్‌దే కీలక పాత్ర : ఎంపీపీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మేట్స్ దే కీలక పాత్రని కావున వారి బాధ్యతలు విధులు గూర్చి వారికి శిక్షణా తరగతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. మండలంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం ఏపీవో ఎం.అరుణకుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో కీలక భూమిక పోషిస్తున్న మేట్స్‌కు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు హజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ ఏపీవో అరుణకుమార్ మాట్లాడుతూ మండలంలోగల 38 గ్రామ పంచాయతీ పరిధిలో గల మేట్లుకు గురువారం, శుక్రవారం శిక్షణ ఇచ్చామని, ఈ శిక్షణా తరగతుల్లో ఉపాధి హామీ వేతనదారులకు కనీస వేతనం వచ్చేలా పనిచేయించడం ఎలా అనేదానిపై పూర్తి అవగాహన కల్పించామని జాబు కార్డ్స్ అప్డేట్ చేయడం కోసం గుర్తించిన పనులు ఎక్కువగా ఉన్నప్పుడు ముఖ్యమైన పనులు ఏవి అని అందులో పేదవానికి ఎక్కువగా ఉపయోగపడే పనులు గుర్తించి ఆ పనులను ముందుగా చేపట్టాలి అనేదానిపై మస్టర్ల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా మస్టర్ల నిర్వహణ ఎలా చేపట్టాలి అనే దానిపై మరియు ముఖ్యంగా ఎన్ఎంఎంఎస్ యాప్ వినియోగం తదితర అంశాలపై పూర్తి అవగాహన కల్పించామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జేఈఈ జి. హరిప్రసాద్, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామా పంచాయతీలకు సంబంధించిన మేట్స్ పాల్గొన్నారు.

విజేతలుగా తిరిగి రావాలి

- ఫెన్సింగ్ క్రీడాకారులకి కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్, జేసీ నవీన్‌లు పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జాతీయ స్థాయి జూనియర్ ఫెన్సింగ్ పోటీలలో సత్తా చాటి విజేతలుగా తిరిగిరావాలని శ్రీకాకుళం జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులకి జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ లు పిలుపునిచ్చారు. పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ స్థాయి పోటీలకి బయలుదేరే ఇద్దరు ఫెన్సింగ్ క్రీడాకారులకి వారిద్దరూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఆగష్టులో భీమవరంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకి చెందిన సంపతరావు గౌతమ్ చంద్ర (సాబర్ విభాగం) సాహుకారి మురళీకృష్ణ (ఇప్పి విభాగం) నుంచి తమ ప్రతిభను కనబరిచి పతకాలను సాధించారు. అలాగే జూనియర్ నేషనల్ చాంపియన్ షిప్ పోటీలకి రాష్ట్రం నుంచి ఎంపికయ్యారు. ఈ నెల 31 నుంచి జనవరి 3 వరకూ చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని రాయ్ పూర్ లో జరుగున్న పోటీలలో పాల్గొనున్న క్రీడాకారులతో మాట్లాడి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కోచ్ వంశీ, డా.కంఠ వేణు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మండలాధ్యక్షులుగా పాత్రో

విశాలాంధ్ర-మందస : బిజెపి మందస మండల అధ్యక్షులుగా దుదిష్టి పాత్రో నియమితులయ్యారు. పార్టీ జిల్లా కమిటీ నుంచి ఉత్తర్వులు తనకు అందినట్లు పొందర దుదిష్టి పాత్రో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మజ్జి శారద అనుచరుడిగా మందస మండల రాజకీయాల్లో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్‌వాదిగా శ్రమించానన్నారు. నరేంద్రమోడి చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితుడై, బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో బిజెపిలో చేరానన్నారు. తనను పార్టీ మండలాధ్యక్షులుగా నియమించడానికి సహకరించిన రౌతు చిరంజీవి, రట్టి లక్ష్మణ కుమార్, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు యవ్వారి హేమ, సవర కేదారి, గోపాలక్రిష్ణ, డొంకాన పోలయ్యలు ఉన్నారు.

ఉత్సాహంగా క్రీడల పోటీలు

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం కొక్కిలిపుట్టుగ గ్రామంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో క్రీడల పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి కొక్కిలిపుట్టుగ సచివాలయం తరపున శ్రీరాంపురం జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో శుక్రవారం క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో వజ్జ మృత్యుంజయరావు, కొనపల సురేష్, దుర్గాశి ధర్మారావు, సర్పంచ్ గంగాధర సాహు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ ధనుంజయంకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కవిటీ : మండలంలోని బెలగాం కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి ధనుంజయం మజ్జి కు ఘన సత్కారం చేశారు.రాష్ట్ర ఎంఈఓ1 సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా బెలగాం కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బెలగాం స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-కవిటీ : ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని మండల అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 2024-25 బడ్జెట్ సమావేశం మండల అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి. సూర్యనారాయణ 2023-24 బడ్జెట్ సవరణ, 2024-25 అంచనా బడ్జెట్ సభ్యులకు వివరించారు. అనంతరం సభ్యులందరూ 2024-25 అంచనా బడ్జెట్ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితునికి బాసటగా హృదయం ఫౌండేషన్

విశాలాంధ్ర-సోంపేట : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి సోంపేటకు చెందిన హృదయం ఫౌండేషన్ బాసటగా నిలిచింది. తలసేమియా వ్యాధితో ఇబ్బందిపడుతున్న బాలుడికి రక్తం అవసరం కావడంతో ఆ కుటుంబం సోంపేట హృదయం ఫౌండేషన్‌ను సంప్రదించారు. సంస్థ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాస రావు వెంటనే సంప్రదించి కవిటి మండలం గొండ్యాలపుట్టుగ గ్రామానికి చెందిన బైరెడ్ల కృష్ణవేణి ద్వారా ఓ నెగిటివ్ రక్తాన్ని అందించారు. ఇంతటి సహాయం అందించిన హృదయం ఫౌండేషన్‌తో పాటు రక్తదాత కృష్ణవేణికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

గుణాత్మక విద్య అందించి, నమోదు శాతం పెంచాలి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : పాఠశాలలో ఉపాధ్యాయులు గుణాత్మక విద్య అందించి, విద్యార్థులు నిమోదుశాతాన్ని పెంచాలని సంతబొమ్మాళి మండలం విద్యాశాఖ అధికారులు జలుమూరు చిన్నవాడు, డి.అర్జునుడు అన్నారు. నౌపడ ప్రభుత్వఉన్నత పాఠశాల యందు జరిగే పాఠశాల సముదాయ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కోర్స్ డైరెక్టరు ప్రధానోపాధ్యాయులు ఎం.భానుప్రకాష్ అధ్యక్షతన వ్యవహరించారు. పాఠ్యప్రణాళిక తయారీ, కదపఠనం ప్రయోజనాలు, చదవడం రాయడం, లైబ్రరీ పుస్తకాల వినియోగం పై శిక్షణ చర్చ జరిగింది. ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేసారు. రిసోర్స్ పర్సన్స్‌గా యల్. జయకృష్ణా రెడ్డి, వెంకటరావులు వ్యవహరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మర్రిపాడు, నౌపాడ కాంప్లెక్స్ టీచర్స్, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండల ఆంగ్లోపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే అగ్నికుల క్షేత్రియులు అభివృద్ధి చెందారు

విశాలాంధ్ర-మందస : టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అగ్నికుల క్షేత్రియులు అభివృద్ధి చెందారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అనానరు. శుక్రవారం మందస మండల అగ్నికుల క్షేత్రియుల ఆధ్వర్యంలో బేతాళపురంలో ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురులు అగ్నికుల క్షేత్రియులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలోనే అగ్నికుల క్షేత్రియులకు అన్ని రకాలుగా ఆదుకుందని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక మన కులానికి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, తద్వారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అగ్నికుల క్షేత్రియ అధ్యక్షుడు గొరకల వసంతస్వామి, జుత్తు కూర్మారావు, లబ్బ రుద్రయ్య, బత్తిన క్రిష్టారావు, సిర్ల క్రిష్టారావు, జి.కె.నాయుడు, టి.తుంబనాథం, జుత్తు ఊర్వశి, పందిర శ్రీనులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి శ్రీరామస్పర్శ అక్షింతలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారి నేతృత్వంలో కోటబొమ్మాళి విశ్వహిందూపరిషత్ అధ్యక్షతన మండలంలోగల ప్రతి ఇంటికి శ్రీరామస్పర్శ అక్షింతలు, శ్రీరాములు పోటోను అందజేయటం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షులు బమ్మిడి శ్రీరాములు అన్నారు. శుక్రవారం కొత్తపేట శివకేశవ ఆలయంలో వి.హెచ్.పి సభ్యులు ఆధ్వర్యంలో అయోధ్య పూజిత అక్షత పర్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ జైరామ, జైజై రామ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి ప్రకండ కార్యదర్శి బాడాన జనార్థనరావు, జిల్లా కార్యదర్శి శ్రీరంగం మధుసూధనరావు, చింతు పాపారావు, రావాడ రాజశేఖర్, మెట్ట మన్మధరావు, పూజారి లక్ష్మణరావు, మెట్ట తిరుమలరావు, చింతాడ అప్పలరాజు, బొడ్డేపల్లి దినకరరావు, చింతాడ ప్రభావతి, హనుమంతు మమహన్ధాత, దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర-ఆమదాలవలస : సీఎస్పీ రోడ్డు ఆమదాలవలస దరి నంద గిరిపేట వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి చెందారు. శుక్రవారం బస్సు ఢీకొన్న ఘటనలో సరుబుజ్జిలి మండలం షలంత్రి గ్రామానికి చెందిన మామిడి బాబురావు (27) మృతి చెందారు. మృతుని బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు షలంత్రి బ్యాంకు లో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న రాజ కుమార్ అనారోగ్యంతో ఉన్నాడని తెలుసు కొని స్నేహితుడైన మృతుడు బాబురావు గురు వారం సాయంత్రం రాజ్ కుమార్ ను పరామర్శించేందుకు శ్రీకాకుళం వెళ్లారు. శుక్రవారం ఉదయం తన విధులు నిర్వహించేందుకు రాజకుమార్ ద్విచక్ర వాహ నంపై వస్తుండగా వెనుకను కూర్చున్న బాబురావు నందగిరిపేట దరి చేరుకునేసరికి వెనుకనే వస్తున్న ఆర్టీసీ బస్సు ఓవర్టేక్ చేయబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో వెనుకను కూర్చున్న బాబురావు బస్ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రాజ్ కుమార్ ముందుగా ఉన్న మట్టిపై పడడంతో గాయాలయ్యాయి. మృతుడు పీజీ వరకు చదువుకున్నారు. తండ్రి దాలయ్య తల్లి రాజు నిరుపేద కుటుంబం. అంది వచ్చిన కొడుకు అందని లోకాలకు పోయాడని మృతుని తల్లి దండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు. వీరిని చూసిన వారికి కళ్ళు చెమ్మగిల్లాయి. విషయం తెలుసుకున్న శ్రీకాకుళం రూరల్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ప్రమాదం చూసిన స్థానికులు బస్సు డ్రైవర్లు మితిమీరిన వేగంతో నడు పుతున్నారని వారి నియంత్రించాలని పోలీ సులు వద్ద మొరపెట్టుకున్నారు. గంట పాటు బస్సులను నిలువరించారు. పోలీసుల జోక్యంతో డ్రైవర్లందరకు కౌన్సిలింగ్ నిర్వ హించి ముఖ్యందు ఇటువంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

నేటి నుంచి శివానిలో అంతర కళాశాలల క్రికెట్ ఎంపికలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : జేఎన్టీయూ (విజయనగరం) పరిధిలో విద్యార్థులకు క్రికెట్ ఎంపికలు శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల చిలకపాలెం లో నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్య ప్రతినిధి దుప్పల వెంకటరావు తెలిపారు శుక్రవారం కళాశాలలో ఆయన మాట్లాడారు ఈనెల 30, 31వ తేదీల్లో వర్సిటీ పరిధిలోని శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాలోని 34 కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ ఎంపికులకు హాజరవుతారని చెప్పారు ఇందులో ఎంపికైన వారు వచ్చేనెల ఏడు నుంచి 16వ తేదీ వరకు హిందుస్థాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ తమిళనాడు లో నిర్వహించే సౌత్ జోన్ అంతర్వర్సిటీ పోటీలకు హాజరవుతారు అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి టి బాలాజీ హెచ్ ఓ డి కె మధు కుమార్ పాల్గొన్నారు.

ఎంపీ రామ్మోహన్ నాయుడుకు సన్మానం



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మొన్న జరిగిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ ను భోగాపురంలో చాలా చక్కగా నడిపించి వారిలో ఒకరిగా ఉన్న శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు చూపించిన ప్రతిభకు, శ్రీకాకుళం టీడీపీ ఇన్‌చార్జి గుండ లక్ష్మిదేవి, సవళాపురపు వెంకటరమణ మాదిగ ఏపీ టీడీపీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ, సింతు సుధాకర్, ప్రతాప్, మాదారపు వెంకటేష్, పీఎంజె బాబు, బోరంగి భాస్కర్ రావు, సుశీల, సూరిబాబు, జగన్ తదితరులు ఎంపీ కి శాలువ, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు.

బెంతు ఒరియాలకు న్యాయం చేయాలి

- నిరాహారదీక్షకు జనసేన సంఘీభావం

విశాలాంధ్ర-కవిటీ: బెంతొరియా సామాజిక వర్గానికి న్యాయం చేయాలని బెంతు ఒరియా సామాజిక వర్గ నాయకులు మండల కేంద్రమైన కవిటీలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు ఇచ్చాపురం నియోజకవర్గం జనసేన నాయకులు లోల్ల రాజేష్ తన సంఘభావం తెలియజేశారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద బెంతు ఒరియా నాయకులతో కలిసి దీక్ష చేపట్టి తన సంఘీభావాన్ని వ్యక్తపరిచారు. దీర్ఘకాలికంగా వెంటాడుతున్న బెంతొరియా కుల ధృవీకరణ పత్రాల సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

పిఎంకెవివై స్వల్పకాలిక కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : పియంకెవివై పథకంలో భాగంగా స్వల్పకాలిక కోర్సులకు అర్హతగల అభ్యర్థులు జనవరి 2024 జనవరి మూడో తేదీ వరకు అవకాశం ఉంటుందని, అర్హతగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వ ఐటిఐ అసిస్టెంట్ డైరెక్టర్ ఎండ మోహన్రావు తెలిపారు. 10వ తరగతి చదువుకున్న అభ్యర్థులు బేసిక్ వెల్డర్ మల్టీ స్కిల్, ఎలక్ట్రీషియన్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే 7వ తరగతి చదువుకున్న స్త్రీలు అభ్యర్థులు టైలరింగ్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కోర్సులకు గాను 2024 జనవరి మూడో తేదీలోగా శ్రీకాకుళం ప్రభుత్వ డిఎల్టిసి, ఐటిఐ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుడు రక్తదానం

విశాలాంధ్ర-కవిటీ: అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుడు అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధునికి రక్తదానంచేసి తన ఉదారత చాటుకున్నారు. ఈమేరకు శుక్రవారం వరక గ్రామానికి చెందిన బోలిసెట్టి బైరాగి అనే వృద్ధుడు అనారోగ్యంతో బ్లడ్ 2.4కి తగ్గిపోవడంతో సోంపేట ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం కోసం చేరాడు. చికిత్స కొరకు అత్యవసరంగా బ్లడ్ కావాలని అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుడు దుర్గా ప్రసాద్ స్పందించి అరుదైన ఓ నెగటివ్ బ్లడ్ రక్తదానంగా అందజేశాడు.అలాగే కృష్ణవేణి అనే ఓ నెగటివ్ మహిళ ముందుకు వచ్చి ఉద్దానం బ్లడ్ సెంటర్‌లో రక్తదానం చేశారు. సంస్థ తరపున రక్తథాత దుర్గాప్రసాద్, కృష్ణవేణికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ, వ్యవస్థాపకుడు గోపి బిసాయి పాల్గొన్నారు.

నేడు సుపథ ప్రతిభ పరీక్షలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని ధర్మవరం సమత మిథిలా విద్యాలయం ఆవరణలో సుపద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సుపద ప్రతిభ పరీక్షలు ఆదివారం నిర్వహించ బడుతున్నాయని ఆ సంస్థ ప్రతినిధులు ఎం జయరాం తెలియజేశారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ మాతృభాషపై మక్కువ కలిగించే దిశగా ఈ సేవా సంస్థ కృషి చేస్తున్నదని ఇందులో భాగంగా విద్యార్థులకు పద్య పఠనము, శ్లోక పఠనము, దేశభక్తి గేయాలు, మానవ విలువలు, శ్రీకృష్ణ చరితామృతం, ప్రశ్నోత్తర రామాయణం అనే అంశాలపై ప్రతిభ పరీక్షలు ఉంటాయని తెలియజేశారు. పరీక్షల అనంతరం విద్యార్థులకు స్థానిక ప్రముఖులచే బహుమతి ప్రధానం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ముగిసిన పాలిటెక్నిక్ రీజనల్ స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రీజనల్ స్పోర్ట్స్‌మీట్ శుక్రవారంతో ముగిసింది. పూర్వపు జిల్లా పరిధిలోని పది పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ డిడి డాక్టర్ ఎం ఏ వి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి అవసరమని చెప్పారు. విజేతలు అనంతపురం రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలన్నారు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జానకిరామయ్య మాట్లాడుతూ గెలుపు ఓటములు సర్వ సాధారణం అని క్రీడా పోటీల్లో పాల్గొనడం ముఖ్యమని చెప్పారు పాల్గొన్నారు.

అంగన్వాడీల రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర-సోంపేట : అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు. అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మె పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు.